# బ్రిటీషోల్లు వేసిన బీజమే కాంగ్రెస్..

**సామాన్యుడి అస్త్రం ధర్మపురి :** పెగడపెల్లి: ఖమ్మం లో జరిగిన సిపిఐ శత జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి బిజెపి అంటే బ్రిటిష్ జనతా పార్టీ అని చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. కాంగ్రెస్ అంటేనే బ్రిటిషోల్లు వేసిన బీజం అన్న విషయం రేవంత్ రెడ్డి మర్చిపోయినట్లు ఉందని కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు ఏ. ఓ హ్యూమ్ ఒక బ్రిటిషర్ అన్న విషయం రేవంత్ రెడ్డికి తెలియకపోవడం దురదృష్టకరమని ఏద్దేవా చేశారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చితే పేదలకు జరిగిన నష్టం ఏమీ లేదని గతంలో కంటే పేదలు పనిచేసే విధానం మరియు వారికి చెల్లించాల్సిన వేతనాలు పారదర్శకంగా ఉండాలని కూలీలు శ్రమ దోపిడీకి గురి కాకుండా పారదర్శకంగా ఉండాలన్న ఉద్దేశంతో మరింత పేదలకు ఉపయోగపడేలా కేంద్ర ప్రభుత్వం సవరణ చేసిందన్నారు. కమ్యూనిస్టులను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఓడించాలన్న ముఖ్యమంత్రి సొంత జిల్లాలో కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టి ప్రజలు బిజెపికి పట్టం కట్టి ఒక ఎమ్మెల్సీని ఒక ఎంపీని గెలిపించిన విషయం మర్చిపోకూడదని అన్నారు. కమ్యూనిస్టులకు చట్టసభల్లో ఎంత బలం ఉందో అంతే బలం కాంగ్రెస్ కు ఉండాలని ముఖ్యమంత్రి కోరుకోవడం శుభపరిణామం అన్నారు. పేదలను అణగారిన వర్గాలను బిజెపి అణచివేయాలని చూస్తుందన్న ముఖ్యమంత్రి 65 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు పేదలు అభివృద్ధికి ఎందుకు నోచుకోలేదని దానికి కారణం కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. భారత ఎన్నికల సంఘం ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి పకడ్బందీగా ఓటర్ల జాబితా సవరణ చేసి దొంగ ఓట్లను తొలగిస్తే కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోవడంలేదని బంగ్లాదేశ్,పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాల నుండి దొంగతనంగా భారతదేశంలోకి చొరబడిన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అక్కున చేర్చుకొని నకిలీ రేషన్ కార్డులు ఓటర్ కార్డులు ఆధార్ కార్డులు ఇచ్చి భారత్ ను ధర్మసత్రంగా మార్చి ఓట్లు ఓటు బ్యాంకుగా మార్చుకుందని అన్నారు. అక్రమ చొరబాటుదారులను దేశం నుండి తరిమి కొట్టడం లాంటి చర్యలు గాంధీజీ కలలుగన్న స్వచ్ఛభారత్ లో భాగమేనని అన్నారు.



## గ్రామీణ పేదల ఉపాధిపై కత్తెర! కేంద్ర ప్రభుత్వ కుట్రను ఎండగట్టిన సీపీఎం

**గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి : సీపీఎం డిమాండ్**

**18 నుంచి 21 వరకు ఇంటింటా ప్రచార ఆందోళనలకు పిలుపు**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** గ్రామీణ పేదల జీవనాధారమైన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి అంటూ సీపీఎం పార్టీ హుకుంపేట మండల కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు మండలంలోని మేరకచింత గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ఉపాధి ప్రచార ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం పార్టీ హుకుంపేట మండల కార్యదర్శి వి. లక్ష్మణ్ రావు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ, దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చిందని విమర్శించారు. ఈ కొత్త చట్టం భవిష్యత్తులో ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా రద్దు చేసే కుట్రకు నిదర్శనమని ఆరోపించారు. గ్రామీణ పేదలకు కనీస జీవన భద్రతనిచ్చే ఈ చట్టాన్ని కాపాడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే అయినప్పటికీ, అవే ప్రభుత్వాలు చట్టాన్ని బలహీనపరుస్తూ కపట నాటకాలు ఆడుతున్నాయని లక్ష్మణ్ రావు తీవ్రంగా మండిపడ్డారు. ఈ ప్రభుత్వాల కుట్రలను ప్రజలకు తెలియజేయడానికే సీపీఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఇంటింటా ఉపాధి ప్రచార ఆందోళన కార్యక్రమాలను చేపట్టినట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగానే ఈ నెల 18 నుంచి 21 వరకు హుకుంపేట మండలవ్యాప్తంగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచార ఆందోళనలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బి. నాగరాజు, దేవయ్య, బి. కొండబాబు, రామకృష్ణ, సింహాచలం, పందన్న, రాజారావు, తౌడమ్మలతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తహసీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్టీఐ ఆక్టివిస్ట్




**సామాన్యుడి అస్త్రం జనగామ** నర్మెట్ట మండలంలో గతంలో సేవలందించిన ఎమ్మార్వో రామానుచారి ను ఆర్టిఐ ఆక్టివిస్ట్ మహమ్మద్ తఫ్జీల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పరస్పర సౌహార్ద వాతావరణంలో పలు అంశాలపై చర్చ జరిగిందని కొనియాడారు. డిప్యూటేషన్ నిమిత్తం బచ్చన్నపేటకు వెళ్లి తిరిగి నర్మెట్టకు వచ్చిన నేపథ్యంలో కలవడం జరిగిందన్నారు. ప్రజాసేవ పట్ల అంకితభావంతో పనిచేసిన అధికారిని కలవడం ఆనందంగా ఉందని ఆర్టిఐ ఆక్టివిస్ట్ మహమ్మద్ తఫ్జీల్ తెలిపారు.

# హుకుంపేటలో పశు ఆరోగ్య శిబిరాలు రైతులకు పెద్ద ఊరట


**242 గొర్రెలకు షీప్ పాక్స్ టీకాలు**

**347 పశుచిన్న జీవులకు నట్టల నివారణ మందులు**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జనవరి 19 నుండి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాల కార్యక్రమంలో భాగంగా హుకుంపేట మండలంలో సోమవారం విస్తృతంగా శిబిరాలు నిర్వహించారు. గడికించుమండా పంచాయతీ పరిధిలోని నీలం పుట్టు గ్రామం మరియు భీమవరం గ్రామాలలో ఏర్పాటు చేసిన శిబిరాల్లో 242 గొర్రెలకు షీప్ పాక్స్ వ్యాక్సిన్ వేయడంతో పాటు 246 చిన్న జీవులకు, 101 పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. దీంతో పశువుల ఆరోగ్యం మెరుగుపడి రైతులకు భారీ నష్టం తప్పినట్టయింది. ఈ సందర్భంగా హుకుంపేట పశు సంవర్ధక శాఖ అధికారి డా. చరణ్ మాట్లాడుతూ, పశు భీమా, బహు వార్షిక పశుగ్రశాల సాగు, పశు కిసాన్ క్రెడిట్ కార్డులు, నాణ్యమైన ఇన్‌పుట్స్ సరఫరా వంటి ప్రభుత్వ పథకాలను ప్రతి రైతు తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ద్వారా పశుపోషణ బలోపేతమై రైతుల ఆదాయం పెరుగుతుందని ఆయన తెలిపారు.

## ఎస్ఎఫ్ఐ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జిల్లాలో ఉన్న విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా సమస్యలు పరిష్కరించే విధంగా విద్యార్థులకు అండగా ఎస్ఎఫ్ఐ ఉండాలని వారు సూచించారు ఈ సందర్భంగా నేను కూడా ఎస్ఎఫ్ఐ విద్యార్థి విభాగంలో విద్యార్థుల సమస్యల కోసం పోరాడనని తెలియజేశారు. విద్యారంగంలో పరిష్కరించడంలో ఎస్ఎఫ్ఐ ముందుగా ఉంటుందని విద్యారంగ సమస్యల గురించి ప్రభుత్వం తెలియజేయడంలో కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులకు తెలియజేశారు జనగామ జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థాయిలో ఉంచాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పొదల లవ కుమార్ దాసగాని సుమ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల రమేష్ భూక్య యాకన్న జిల్లా కమిటీ సభ్యులు సాయి చరణ్ సాత్విక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఆంగ్ల బోధన పద్ధతుల పోటీలలో రాష్ట్రస్థాయి టాపర్



**జాతీయ స్థాయికి ఎంపికైన ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు**

**సామాన్యుడి అస్త్రం జనగామ** ఈనెల17వ తేదీ న ఎస్ సి ఇ ఆర్ టి హైదరాబాదులో జరిగిన సమృద్ధి స్కీం రాష్ట్రస్థాయి ఆంగ్ల పెడగాగి పోటీలలో రాష్ట్రంలో టాపర్ గా జడ్పీహెచ్ఎస్ ఎర్రగొల్లపహడ్ ప్రధానోపాధ్యాయుడు సిహెచ్. వెంకటేశ్వర్లు టాపర్ గా నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనారు. జనగామ జిల్లా జడ్పీహెచ్ఎస్ ఎర్రగొల్లపహాడ్ ప్రధానోపాధ్యాయుడు ఈనెల 17న ఎస్సీఈఆర్టీ హైదరాబాదులో జరిగిన ఆంగ్ల బోధన పద్ధతుల విభాగంలో పాల్గొని ఆ విభాగంలో టాపర్ గా నిలబడమే కాకుండా జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ పోటీలలో రాష్ట్రం నుండి అన్ని జిల్లాల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనగా ముగ్గురు మాత్రమే జాతీయస్థాయికి ఎంపికైనారు. ఈ ముగ్గురిలో ఒకరుగా సిహెచ్ వెంకటేశ్వర్లు నిలిచారు. వీరు ఈనెల 26న ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్ లో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారు. కాగా తమ ప్రధానోపాధ్యాయుడు జాతీయస్థాయికి ఎంపికైనందున పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ వెంకటేశ్వర్లు ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి హరిలాల్, వాణి శ్రీ ,సత్తిరెడ్డి, సత్తయ్య, రామ్ మోహన్, జంపయ్య, నరేందర్ రెడ్డి, సుదీర్ బాబు, డాక్టర్ భాస్కర్ ,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీఐ సాధన కమిటీ బలోపేతమే లక్ష్యం

**కమలాపూర్ మండల కన్వీనర్ గా మామూనూరి అనిల్, కుమార్ ఏకగ్రీవ, ఎన్నిక**



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల సమాచార హక్కు సాధన కమిటీ కన్వీనర్‌గా మామునూరి అనిల్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ప్రజాస్వామ్య విలువలకు బలాన్ని చేకూర్చే పరిణామంగా పలువురు అభిప్రాయపడ్డారు. నాయి బ్రాహ్మణ యువకుడు, విద్యావంతుడైన అనిల్ కుమార్‌కు ఈ బాధ్యతలు అప్పగించడం ద్వారా కమిటీకి కొత్త ఉత్సాహం వచ్చిందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం సామాన్యుడికి అస్త్రంలాంటిదని, ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు, నిధుల వినియోగం, అభివృద్ధి పనుల వివరాలు తెలుసుకునే హక్కు ఉందని, ఆ హక్కును సమర్థంగా వినియోగించుకునేలా కమిటీలు మార్గనిర్దేశం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు సుర స్రవంతి మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు =× అవగాహన పెంచడం ద్వారా అవినీతి నియంత్రణ సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర కోఆర్డినేటర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ, కొత్త కన్వీనర్ ఆధ్వర్యంలో కమలాపూర్ మండలంలో ప్రజలకు పై శిక్షణ కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. కమలాపూర్ మండల అధ్యక్షుడు కోవరాజు, ఉపాధ్యక్షుడు బచ్చుల శ్రీకాంత్ మాట్లాడుతూ, అనిల్ కుమార్ సామాజిక సేవాభావం, నిబద్ధత కమిటీ కార్యకలాపాలకు మరింత బలం చేకూరుస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. నూతన కన్వీనర్ మామునూరి అనిల్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమాచార హక్కు చట్టం ద్వారా సామాన్యుడికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని, మండలంలోని ప్రతి గ్రామంలో =×పై అవగాహన పెంచి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని స్పష్టం చేశారు. తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయబోనని, కమిటీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, స్థానికులు పాల్గొని నూతన కన్వీనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా వేమన 163 వ జయంతి

**జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**




**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు లో జనవరి: 19 న ఘనంగా యోగి వేమన 163వ జయంతి ఉత్సవం లో పాల్గొని ఆయన చిత్ర పాఠానికి పూలమాల వేసి నీవాళ్ళు అర్పించిన జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్. ఈరోజు ఉదయం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి ప్రజా కవి, సమాజ సంస్కర్త యోగి వేమన 163వ జయంతి ఉత్సవాలను కలెక్టర్,జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ వేమన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక చైతన్యం, వేమన పద్యాలు కేవలం సాహిత్యం మాత్రమే కాదని, అవి సమాజంలోని మూఢనమ్మకాలను పారద్రోలే ఆయుధాలని కొనియాడారు. అలాగే సరళమైన భాష అతి సామాన్యుడికి కూడా అర్థమయ్యే రీతిలో, ఆటవెలది పద్యాల ద్వారా లోకరీతిని బోధించిన గొప్ప దార్శకుడు యోగి వేమన అని పేర్కొన్నారు. నేటి తరానికి స్ఫూర్తిదాత ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు, యువతకు వేమన పద్యాలలోని అంతరార్థాన్ని గ్రహించి, నైతిక విలువలతో కూడిన జీవనాన్ని గడపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ కె. సాహిత్,జిల్లా ఇంచార్జి రెవెన్యూ అధికారి అంబేద్కర్, ఇన్చార్జ్ ఆర్డిఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏం వి ఎస్ లోకేశ్వరరావు,కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రసాదరావు, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగల వైన్ షాపు నుండి విచ్చల విడిగా తరలింపు

**చంద్రబాబు నాయుడు ఆదేశాలు పక్కదారి**

**నిద్ర మత్తుతో రంపచోడవరం ఎక్సైజ్ శాఖ అధికారులు**

**నాటు సారా పైన కేసులు నమోదు బెల్టు షాపుల పైన తుత్ మంత్రం**




**సామాన్యుడి అస్త్రం :** మండలంలో అడ్డతీగల లో ఉన్న వైన్ షాప్ నుంచి విచ్చలవిడిగా బెల్టు షాపులకు సంచులతో మద్యం సరఫరా అవుతుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పక్కాగా పల్లె గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించకూడదని ఎక్సైజ్ శాఖ అధికారులకి ఆదేశాలు జారీ చేసిన రంపచోడవరం ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం జీవో కి దిక్కరించి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని తెలుస్తుంది. నాటు సారా పైన సమాచారం ఇస్తే వెంటనే స్పందిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు వైన్ షాపుల నుంచి విచ్చలవిడిగా మద్యం చెంచులతో వెళ్తుంటే మాత్రం నిద్రమత్తులో ఉంటున్నారు. తాత్కాలికమైన డమ్మీ కేసులు కట్టి చేతులు దులుపుకుంటున్నారు ఎక్సైజ్ శాఖ అధికారులు ఇప్పటికైనా సంబంధించిన శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా లేదా అనేది మరో రెండు రోజుల్లో ప్రత్యేకమైన కథనంలో చూద్దాం

